


# తాయిలం


పి. సత్యవతి

ప్రతి స్త్రీ తనని తాను మరిచి.
పోవడం వెనక
ఓ పురుషుడు ఉంటాడన్న
మాటలో నిజమెంత?
అబద్ధమెంత?

విరిబోణీ వీణ మీద చాలా బావుంటుంది. ఇన్ని కృతులు నేర్చుకున్నా 'విరిబోణీ' వర్ణం అంటే శారదకి చాలా ఇష్టం. ఎందుకు ఇష్టమో ఆమెకీ తెలీదుగానీ అదంటే చాలా ఇష్టం. ఆ రోజు ఇల్లు దులుపుకుంటూ వీణ శుభ్రంగా తుడుస్తుంటే ఒకసారి 'విరిబోణీ' వాయించుకోవాలనిపించింది. వీణ మాస్టారు గుర్తొచ్చేరు- "సాధన చేస్తే నువ్వు ధనమ్మాళ్ అంతవుతావమ్మా!" అనేవారు-

సాధన చెయ్యడానికి టైం ఎక్కడ తీగెలు సరిగ్గా బిగించి, శృతిచేసి వర్ణం మొదలెడుతుండగా కాలింగ్ బెల్ మ్రోగింది- వీణ ప్రక్కన పెట్టి తలుపు తీసింది శారద-

"ఇదేమిటి ఇల్లు ఇలావుంది! నేను నాలుగింటికల్లా వస్తానని చెప్పలేదూ- అయిదింటికి నా కొలీగ్ శివరావుని పిలిచేను- అతని భార్యతో సహా వస్తాడు-



ఈ వీణ బయటికెందుకు తీశావిప్పుడు- మైగాడ్- వాళ్లకేమైనా తినడానికి చేశావా లేదా-"

శారద వీణ పెట్టెలో పెట్టింది- విరిబోణీ వర్ణం ఆమె మనసులో మెదలుతుంది. శివరావుకీ భార్యకీ స్వాగతం పలకాలి- ఈలోగా ఇల్లు సర్దాలి- ఇల్లు నీట్‌గా ఉండకపోతే రావ్‌గారికి కోపంవస్తుంది. ఫారిన్ కంపెనీలో పని చేసే వారంతా ఒకరకంగా ఉండాలట- వాళ్ల కల్చరే వేరట- వీణ పెట్టెమీద కవరు కప్పి దానిమీద పూలకుండీ అమర్చింది శారద-

శివరావుగారు వారి సతీమణీ వేంచేశారు. వారు రాత్రి పన్నెండు వరకూ ఉన్నారు- తెల్లవారాక పిల్లలు స్కూలుకి- రావ్‌గారు ఆఫీసుకి- సినిమాలోలాగ బ్రేక్‌ఫాస్ట్ టేబిల్ అలంకరించాలి- అన్నీ యాంత్రికంగా జరిగిపోతుంటాయి-

రావ్‌గారు అప్పుడప్పుడు ఆఫీస్ పనిమీద ఊరువెడుతుంటారు. ఆయన వెళ్లినప్పుడు శారదకి కొంచెం ఊపిరాడినా- అప్పుడు పిల్లలకి యూనిట్ టెస్టులో ఏవో వస్తుంటాయి- అప్పటినించీ వీణ బయటికి తీసి విరిబోణీ వాయించుకునే అవకాశం శారదకి రాలేదు-

ఆ రోజు మధ్యాహ్నం రావుగారు క్యాంప్‌కి వెళ్లేరు- చిన్నపాప నోట్‌బుక్స్ కావాలనీ, పెద్ద పాప సాక్సు కావాలనీ తొందరపెట్టేరు- ఇంట్లో సరుకులు కూడా కొన్ని కావాలని బజారుకి బయల్దేరింది శారద. ఫ్లాట్‌కి పదిగజాల దూరంలో మోదుగ చెట్టుంది- ఆ చెట్టు క్రింద ఓ టీ కొట్టు (బడ్డీ) ఉంది. అక్కడ నాలుగైదు రిక్షాలు ఎప్పుడూ ఉంటాయి. రావ్‌గారు ఊళ్లో ఉంటే కారుంటుంది. ఆయన లేకపోతే కారుండదు.

టీ కొట్టు నారాయణకి పాపలంటే ఇష్టం. అందుకని అతను పనిగట్టుకుని శారదని పలకరిస్తుంటాడు.

రావ్‌గారు రాత్రివేళ ఆలస్యంగా ఇంటికి వచ్చే రోజుల్లో, కిటికీ దగ్గర కూర్చుని శారద టీ కొట్టుకేసి చూస్తూ ఉంటుంది. రెండవ ఆట సినిమా వదిలే వరకూ చెట్టుక్రింద సందడిగా ఉంటుంది.

"బావున్నారా అమ్మా ఏం ఇలా వచ్చేరు?" అన్నాడు నారాయణ-

"బజారెడదామని- అవును- నువ్వు బాగున్నావా? నీ బిజినెస్ బాగా నడుస్తుందిలా ఉంది- ఎప్పుడూ హడావుడిగా ఉంటుంది ఇక్కడ" అంది శారద-

"అవునండీ హడావుడే ఇది మంచి సెంటర్ కదా-"

"ఇంకేం నీకు బాగా సంపాదన-" శారద అతన్ని అభినందించింది.

"డబ్బు నాదెలా అవుతుందమ్మా నేనొట్టి కూలోణ్ని నెల జీతపు గాడిని. అసలు ఈ కొట్టు యజమాని మా రాములు బాబాయి"

నారాయణ నిట్టూర్చేడు.

"ఏమిటీ! ఈ కొట్టు నీది కాదన్నమాట మరి నువ్వెలా ఉంటున్నావిక్కడ?"

"ఎక్కడుండనమ్మా- ఎక్కడ చేసినా ఒకటే కాకపోతే ఇక్కడ కొంచెం వసతులు బావున్నాయి-"

"టీ"లు అందించే కుర్రవాడు వెంకటేశు యంత్రంలా పని చేసుకుపోతున్నాడు- తొట్టి నీళ్లో కప్పులు ముంచి కడిగేసి, మళ్లీ టీ నింపి ట్రేలో పెట్టుకొని వెడుతున్నాడు- శారద వాణ్ణి అలా రాత్రి పన్నెండు వరకూ చూస్తూనే ఉంటుంది.

"ఈ కొట్టు నువ్వు కొనేసుకుంటే ఈ డబ్బంతా నీకే ఉండేదిగా నారాయణా!" అంది. నారాయణ శారద వంక అజ్ఞానివంక బ్రహ్మజ్ఞాని చూసినట్లు దయగా చూసి నవ్వి, "నేనేం కొంటానమ్మా- నాకొచ్చే జీతం ఎంతని? నెల నెలా ఈ కొట్టు మీదొచ్చే సంపాదనలో పదోవంతు కూడా లేదు- అది నా కుటుంబానికే చాలదు. ఇంత సెంటర్‌లో కొట్టు కొనాలంటే గుడ్‌విల్ ఇవ్వాలి కదా- పైగా రాములు బాబాయికేం ఖర్మ అమ్ముకోవడానికి- బంగారు బాతుని అమ్ముకుంటారేమిటమ్మా".

పిల్లలు రిక్షా పిలిచి బేరం ఆడారు-

నారాయణని చూసి జాలిపడుతూ రిక్షా



ఎక్కింది శారద.

బజారు నుండీ వచ్చేసరికి ఎనిమి న్న రైంది. అప్పటికే రావ్ గారొచ్చేరు-

ఆయన కొంచెం చిరాకుగా కన్పిస్తున రు-

వెళ్లినచోట పని అయి ఉండదని శా వకి అర్థం అయింది- పైగా ఇంటికి వచ్చే ికి తాళంవేసి ఉంటే ఆయనకి కోపం వస ది-

"అమ్మో - అమ్మో అని మమ్మల్ని ంతా యిస్తుంటారు- కొనేవాడికి ప్రొడక్ట్లలో ల ాలు తెలీవా? అవి సరిచెయ్యమంటే నీ ఉ గం దేనికని అడుగుతారు-"

అటుపై అధికార్లని ఇటు డీలర్లని ఓ ావు

గంట ఏకదాటిగా తిట్టేసి స్నానానికి వెళ్లాడాయన.

రావుగారు భార్యాబిడ్డలతో ఎక్కువ మాట్లా డరు. మాట్లాడినా తన ఆఫీసు విషయాలే ఎక్కువ మాట్లాడతారు- ఆయనకి తన ఉద్యోగం తప్ప వ్యక్తిగతమైన విషయాలేం ఉండవు చెప్ప డానికి- తన సహ ఉద్యోగస్థులు తన ఆఫీసు తన రీజినల్ మానేజర్ - వైస్ ప్రెసిడెంటూ- ఆ ఊళ్లో డీలరు - ఈ ఊళ్లో డీలర్ వాళ్ల వంటి ప్రశ్నలు - తన తెలివిగల సమాధానాలు - తన అనుభవం - తన తెలివితేటలు - తన టార్గెట్స్ సాధించకపోతే వారి తిట్లు అప్పుడు తమవారిని తిట్టడం - ఆ కంపెనీ దాని గొప్ప తనం ఎన్ని కోట్ల టర్నోవర్ - ఉద్యోగస్థుల కెన్ని సదుపాయాలు - ఆ కంపెనీ కల్చర్ - ఇదంతా శారదకి కంఠస్థం అయిపోయింది - ఉదాహరణకి ప్రొద్దున్న ఎప్పుడైనా టిఫిన్ లోకి చపాతిలు చేసిందనుకోండి వెంటనే అతనందుకుంటాడు-

"మా కొలీగ్స్ ఎవరో ప్రొద్దున్నే చపాతిలు తినరు - తింటే ఇడ్లీ లేక బ్రెడ్. బట్టర్ జామ్. పల్లెటూరి పెంపకం సరేసరి - వెళ్లి ఒక్క సారి మా కొలీగ్స్ భార్యల్ని చూసిరా. ఎలాంటెలాంటి వంటలు చేస్తారో" అంటాడు-


అదొక స్వర్గసీమ- అందులో పని చేసే వారంతా దేవతలు - అయినా ఆ స్వర్గసీమకి అధిపతులైన మార్కెటింగ్ మానేజర్ వైస్ ప్రెసిడెంట్. జనరల్ మ్యానేజర్‌కి వీరంతా దాసులు. 'దాస్యంలోనే ఆనందం అదంతేలే మరి' క్రొత్తలో అనుకునేది శారద.

కానీ రావ్ గారు ఆమె ఆలోచన తీరుని మార్చేసేరు-

"కంపెనీ మనకెన్నో సౌకర్యాలిస్తోంది- కనుక అది దాస్యంకాదు- మాదంతా ఒక కుటుంబం - మేం శ్రద్ధగా పనిచేస్తాం. అంటే- కంపెనీ శ్రేయస్సు కోరతాం" అంటాడు. అతని స్వామి భక్తి ఇప్పుడు శారదకి అరాధ నీయం అయింది- తన భర్త చాలా గొప్పవాడు- సిన్సియర్ వర్కర్ అందుకే ప్రమోషన్ వచ్చింది, కారొచ్చింది. బోలెడు అదనపు సౌక ర్యాలొచ్చేయి.

"అతను అంత కష్టపడబట్టే ఇంటికి అన్నీ అమిరాయి- పిల్లలకి మంచి స్కూళ్లు అమ రాయి- తినడానికి పారెయ్యడానికి మంచి ఆహారం దొరుకుతోంది. జై కంపెనీకి జే మా ఆయనకి" అనేసుకుంది శారద.

అలా అనుకున్న నాటి నుంచి శారద మిసె స్‌రావు మాత్రమే అయిపోయింది. పిల్లలకి అమ్మ ఇరుగు పొరుగు పిల్లలకి ఆంటీ- రావ్ గారి మిత్ర వర్గానికి సహోద్యోగవర్గానికి- అంద రికీ మిసెస్‌రావ్- ఇల్లలకుతూ పేరు మర్చిపోయిన ఈగ బంధంగా ఆమె తన పేరు శారద అనీ తను కూడా కాలేజీలో చదివి డిగ్రీ తీసుకున్నానని- ఓ అయిదేళ్లు వీణ నేర్చు కుని డిప్లొమా సాధించానని- తనకీ ఓ పదిమంది స్నేహితురాళ్లుండే వారని- వారంతా ఉత్తరాలు వ్రాసి తను జవాబివ్వకపోతే మానేశారని- తనకీ ఒకప్పుడు తెలుగులో మంచి పుస్తకాలు చదవడం ఇష్టమని- ఇవ్వన్నీ - ఇంకెన్నో కూడా ఆమె చాలా సులభంగా మర్చిపోయింది. రావుగారు పని చేసే ఫలానా కంపెనీ కల్చ రలో యిమిడిపోయింది. ఫలానా కంపెనీ ఉద్యోగుల భార్యలలో ఒక భార్యగా మారిపో యింది- అతన్ని కని పెట్టి మంచి చెడ్డలు చూసి సమయానికి అన్నీ అందిస్తే అతను బాగా పనిచెయ్యగలుగుతాడు. అప్పుడు ప్రమో షన్లొస్తాయి. హోదా పెరుగుతుంది. జీతం పెరుగుతుంది. పిల్లలకి మంచి చదువులొస్తాయి. సమాజంలో ప్రతిష్ట పెరుగుతుంది. కనుక రావుగారు కంపెనీకి ఎంత శ్రద్ధగా పనిచేస్తా రో- ఎంత స్వామిభక్తితో ఉంటారో- మిసెస్ రావు కూడా రావ్‌గారి పట్ల అంత భక్తిశ్రద్ధలు చూపిస్తూ ఆయన అడుగులకి మడుగులొత్తుతూ



తన జీవితాన్ని ధన్యం చేసుకుంటోంది-

అలాంటి మిసెస్ రావుకి [illegible] వాయించుకోవాలనిపించింది ఒకరోజు- ఇంకొక రోజు పిల్లల్ని తీసుకుని ఎక్కడైనా వెళ్లి రావాలనిపించింది. మరోసారి తన స్నేహితురాలు శకుంతల ఇంటికి వెళ్లాలనిపించింది. కాని కుదరలేదు- ఓసారి రావుగారి స్నేహితులొచ్చేరు మరోసారి అతని ఇమ్మీడియట్ బాస్ భోజనానికి వచ్చేరు- ఇంకోసారి ఆయన రీజనల్ మానేజరొచ్చి ఉన్నట్టుండి సేల్స్ కాంపైన్ మొదలెట్టారు.

సంవత్సరం మొదట్లో జరిగే సేల్స్ కాన్ఫరెన్స్‌కి వెళ్లొచ్చిన రావుగారు భోజనం చేస్తూ చెబుతుంటారు-

"ఈ కాన్ఫరెన్స్‌లో అంతా టెన్షన్ ఎవరికీ మాట్లాడ్డానికి గుండెలులేవు- మా వైస్ ప్రెసిడెంట్ షణ్ముఖ్‌ని బాగా తిట్టేరు- నువ్వు పసి పిల్లని తిరగాలి అలాగ- నీకు పాత చీర ఇచ్చాము- ఇన్క్రిమెంట్ పెట్టాము- సినిమాకి డబ్బులిచ్చాము- అది చెప్పుతావు చూడు- అలాగన్న మాట- మీకు లోనప్పులిచ్చాం- రెంట్ ఫ్రీ క్వార్టర్స్ ఇచ్చాం- కారిచ్చాం- మెడికల్ ఖర్చులిచ్చాం- యాత్రలిప్పిచ్చాం- అయినా టార్గెట్స్ సాధించలేదు- బహుశా ముఖాలెక్కువై ఉంటాయేమో- ఎలాగో వర నేను లేచి ధైర్యం తెచ్చుకుని ఇలా చెప్పాను- ప్రాడక్ట్ బాగుచెయ్యండి- ఇన్సెంటివ్ లివ్వండి- టీవీలో ఎడ్వర్‌టైజ్ చెయ్యండి- అందరిలాగ అని దానికి ఆయన నిప్పుతొక్కిన కోతి అయ్యేడు-

అవన్నీ చేసుకుంటూ పోతే ఏ పేద ఏగాదికి ఇంత ఖర్చు పెట్టడమెందుకోయ్- మాకింతమంది మార్కెటింగ్ స్టాఫ్ ఎందుకు? ఇదేమన్నా పప్పు- సాంబారుపొడా? ఒక్కసారి ఫార్ములా మారిస్తే కొన్ని కోట్ల నష్టం- టీవీలో చెప్పేవాడికి మీకెందుకు టీ లివ్వడం అని విరుచుకు పడిపోయాడు- అలా ఉంటాయి వాళ్ల ఆలోచనలు- ఇలా చెప్పుకుపోతుంటాడాయన- ఎవరికీ అందులో వినాలని ఉండదు- అయినా వినాలి- అతనింటి యజమాని- యజమాని చెప్పేదెప్పుడూ శ్రద్ధగా వినాలి- శారద వింటుంది. ఆమెకిప్పుడు కంపెనీ గురించి పూర్తిగా తెలుసు- అలాగ నిర్విఘ్నంగా పదిహేను సంవత్సరాలు గడిచిన శారదకిప్పుడు కొంచెం చిరాకనిపిస్తోంది- తన ఆలోచనల్లో తన ప్రవర్తనలో ఏదో లోటు ఆమెకి అనుభవమౌతుంది. తనని తాను పారేసుకున్నట్టు అనిపిస్తోంది. ఆ పారేసుకున్న తనని వెతికి తెచ్చుకోవాలని కూడా అనిపిస్తోంది- అదెప్పట్నుంచి అంటే ప్రక్క ఎపార్ట్‌మెంట్‌లోకి రాగిణీవాళ్లు దిగేక ఇద్దరు పిల్లలు- రాగిణి వాళ్లాయన కంపెనీ కల్చర్‌లో ఇమిడిపోలేదు- ఆ అమ్మాయికి స్వంత కల్చర్ ఉంది- ఓ రోజు తను వాళ్లింటికి వెళ్లినప్పుడు వాళ్లు ఏదో సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు- మరోసారి రాజకీయాల్ని గురించి ఇంకో సారి సాహిత్యం గురించి సంగీతం గురించి అప్పటినుంచీ శారదలో అసహనం మొదలైంది- మొదలైన రోజున ఆమె పెట్టెలో నుంచి వీణ పైకితీసి సరిగమలు వాయించి పెద్దపాపకి నేర్పింది- అదే రోజున ఆమెకీ రావుగారికీ తగాదా అయింది. అదే రోజున ఆమె పారేసుకున్న తన కోసం అన్వేషణ మొదలుపెట్టింది-



## నెలతప్పిన నెలత

"పెళ్ళయిన నెలకే మా ఆవిడ నెల తప్పింది తెల్సా?" గర్వంగా అన్నాడు శ్రీను.

"అదేమంత గొప్ప. మా ఆవిడ పెళ్ళి కాకుండానే నెల తప్పింది" తక్కున అని నాలుక కర్చుకున్నాడు వెంకన్న.


వద్మశ్రీ.

రావ్‌గారు మళ్లీ ఏన్యువల్ కాన్ఫరెన్స్‌కి వెళ్లేరు- వెళ్లేటప్పుడు భార్య చేత సూట్‌కేస్ సర్దించుకున్నారు- షర్టులకి గుండీలు కుట్టించుకున్నారు- కర్చీఫల మడతల్లో పౌడరు వేయించి మడతలు పెట్టించారు- టైలు- బూట్లు చెప్పులు అన్నీ విడివిడిగా సర్దించారు- అది ఆయనకి పదిహేనేళ్ల అలవాటు- హోటల్ రూంలో దిగి పెట్టె తీసినప్పుడు ఏ పూట వేసుకోవలసిన బట్టలు ఆ పూట పైకి రావాలి- తన కొలీగ్స్ అంతా తన సూట్‌కేస్ చూసి అసూయపడతారు-

శారద పనిచేసుకుని కిటికీ దగ్గర కూర్చుంది- పిల్లలు చదువుకొని నిద్రపోయేరు. చెట్టు క్రింద బడ్డీ కొట్టు చురుగ్గా సాగుతోంది. నారాయణ డబ్బులెక్క పెడుతున్నాడు. వెంకటేశు తిరుగుతున్నాడు- గల్లాపెట్టె నిండుతోంది- అలా చూస్తున్న శారదకి ఓ ఆలోచనొచ్చింది-

నారాయణ కదలకుండా కూర్చుని పైన నష్టం రానీయకుండా కాపలా కాసి గల్లాపెట్టె నింపుతున్నాడు. వెంకటేశు కాళ్లకి బలపాలు కట్టినట్టు తిరిగి తిరిగి అర్ధరూపాయి, రూపాయి పోగేసుకొచ్చి ఇస్తున్నాడు- సాయంత్రం కాగానే రాములు బాబాయొచ్చి ఆ రోజు కలెక్షన్ మూటకట్టుకుని పోతున్నాడు-

వెంకటేశుది అందరికన్నా పెద్ద కష్టం. కాని వాడికిచ్చేది రోజు కలెక్షన్లో ఇరవైయ్యో వంతు కూడా లేదు- నారాయణది కష్టమే. మీదు మిక్కిలి అతని నిజాయితీకి సరిలేదు-



అయినా అతని కష్టంలో పదో వం కూడా అతనికి దక్కడంలేదు- ఇదేం న్యాం అని పించింది-

శారద చిరాకు పడిపోయింది. కటేశు పన్నెండేళ్ల వాడు, ఎంతో భవిష్యత్తు ండాల్సి న వాడు- ప్రొద్దుటినుంచీ రాత్రిదాకా క రిగేలా తిరిగి తిరిగి. రాములు బాబాయి సంపద పెంచుతున్నాడు- తన నిజాయితీత శ్రద్ధతో తెలివితేటల్తో రాములు బాబాయి ంపదని పెంచుతున్నాడు నారాయణ- శారద సంతృప్తిగా కిటికీ దగ్గర నుంచి లేవ యింది- పన్నెండవుతోంది- నారాయణ కొట్టు మూసేశాడు- మూస్తూ ఆ రోజు శ్రమకి మెచ్చి కటేశు చేతిలో ఓ చాక్లెట్ పెట్టేడు. వా దాన్ని భక్తిగా అందుకుని ప్రసాదంలా నోట్లే వేసుకున్నాడు- ప్రతీరోజు అది ఆఖరి కార క్రమం- ఈ రోజు ఆ చాక్లెట్ దాన కార్యక్రమ చూసిన శారదకి అసహ్యం వేసింది- ఆమె కి కీ తెర దించి లైటు ఆర్పివడుకోడానికి వెళ్లి ది-

రావుగారు కాన్ఫరెన్స్ నుంచి ముగిం చిన ఉత్సాహంతో వచ్చారు- పి ఏవో కొనుక్కొచ్చారు- వాళ్లని హుషారుగా లకరించారు. బహుశా అధికారుల ప్రశంస పాత్రులై ఉంటారు. ఆయన హుషారే ఇం అందరి హుషారు- ఆయన చిరాకుగా ఉ ఇంట్లో అందరూ నిశ్శబ్దంగా ఉండాలి.

"ఈసారి మా రీజినల్ సే అందరి కంటే ఎక్కువ- టార్గెట్ దాటిపోయి మొన్న తిట్టిన మా వైస్ ప్రెసిడెంట్ ఈ ప్రత్యేకం నన్ను మెచ్చుకున్నాడు. నేను గస్టులో మార్కెటింగ్ మానేజర్ అయిపోతా తెలుసా- ఈసారి మా కంపెనీ వారు భార్య కూడా కాంప్లిమెంట్స్ ఇచ్చారు- మిడిల్ మ్యానేజ్ మెంట్స్ స్థాయిలోని వారి భార్యలం కీ కూడా రిస్ట్ వాచీలిచ్చారు- తమ భర్తల్ని ముద్దులుగా పనిచేయడానికి తోడ్పడినందుకు"- రావ్ గారి హుషారు శారదకి తెలిందేంకాదు- ఆ అక్కడ నిలబడి చూస్తోంది-

రిస్ట్ వాచీ తీసి భార్యకిస్తూ "మా కంపెనీ కల్చరే వేరు - ప్రతి మగవాడి విజయం వెనక స్త్రీ ఉంటుందని వాళ్లకి తెలుసు"

ఆ వాచి చూస్తుంటే చప్పున శారదకి నారాయణ వెంకటేశు చేతిలో పడేసే చాక్లెట్ గుర్తొచ్చింది- వెంకటేశులా నారాయణ తిరిగి టీలు అందించలేడు- వెంకటేశు లేనిదే వ్యాపారం లేదు అందుకే వాడికా తాయిలం- అవును. అలాగే ప్రతిమగవాడి వెనకా ఓ స్త్రీ ఉంటుంది. - ప్రతి స్త్రీ తనని తాను మర్చిపోడం వెనక తాను పారేసుకోడం వెనక ఓ పురుషుడే కాదు - వ్యవస్థ మొత్తం ఉంటుందేమో అనిపించింది శారదకి- ఆమె వైవాహిక జీవితంలో మొదటి సారి-

